నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం డిసెంబర్ 06, 2023 www.navatelangana.com

శాసనసభ స్పీకర్‌గా రేవూరి..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రేవూరి తాజా ఎన్నికల్లో నాలుగవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి 4వసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిడిపి అభ్యర్థిగా మూడుసార్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా తాజాగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. వివాదరహితుడిగా, రేవంత్ సన్నిహితుడిగా పేరుంది. సీనియర్ ఎమ్మెల్యే వివాదరహితుడిగా పేరున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి టిడిపిలో రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం గమనార్హం.

కేబినెట్‌లో వరంగల్ నుండి ఇద్దరికి చోటు దక్కే అవకాశం..!





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కకు బెర్త్ దక్కుతుందని సర్వత్రా చర్చ జరుగుతుంది. మంత్రుల రేసులో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మాజీ మంత్రి కొండా సురేఖల పేర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితురాలు కావడంతో సీతక్కకు మంత్రి పదవీ ఖాయమని భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా వున్న 'కొండా' దంపతులకు కూడా ప్రాధాన్యత లభిస్తుందని ప్రచారం జరుగుతుంది. బిసి మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన కొండా సురేఖ 5వ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించింది. వైఎస్సార్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన అనుభవముంది.

మైనారిటీ గురుకులాల్లోనే మెరుగైన విద్య: ఆర్ఎల్ఓ శ్రీపాల



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో మైనార్టీ విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించే ందుకు మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్తున్న మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ ఓ శ్రీపాలతో 'నవతెలంగాణ' ముఖా ముఖీ.

నవతెలంగాణ: జిల్లాలో మైనార్టీ గురుకులాలు గురించి..

ఆర్ఎల్వో: వరంగల్ జిల్లాలో బాలికల కోసం రెండు. జక్కలొద్ది బాలురు, వర్ధన్నపేట బాలురు, నర్సంపేట బాలికల కోసం మైనారిటీ గురుకులాలు ఉన్నాయి.

నవతెలంగాణ: మైనారిటీ గురుకులాల్లో విద్యార్థుల సంఖ్య

ఆర్ఎల్ఓ: వరంగల్ జిల్లాలో ఐదు గురుకులాల్లో మొత్తం సీట్లు 1920 ఉన్నాయి. అందులో 1227 మంది విద్యార్థులు నమోదయ్యారు.

నవతెలంగాణ: సీట్లను ఎలా భర్తీ చేస్తారు.

ఆర్ఎల్వో: మైనారిటీ గురుకులాల్లో ముఖ్యంగా మైనారిటీలకు 75 శాతం సీట్లను కేటాయిస్తారు. నాన్ మైనారిటీస్ లకు 25 శాతం సీట్లను కేటాయిస్తారు.

నవతెలంగాణ: మైనారిటీ గురుకులాల్లో చదువుకోడానికి విద్యార్థుల్లో ఆసక్తి చూపుతున్నారా

ఆర్ఎల్ఓ: మైనారిటీ గురుకులాల్లో చదివేందుకు మొదట్లో మైనారిటీ విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తి చూపెట్టలేదు. కాని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అందరం కలిసి మైనారిటీలో ఉన్న కమ్యూనిటీ పెద్దలతో అవగాహన కల్పించడం వల్ల కొంతమేరకు మైనారిటీ గురుకులాల్లో చదివేందుకు ఆసక్తి కనపరు స్తున్నారు.

నవతెలంగాణ: ప్రభుత్వం ఒక్కొక్కరికి రోజుకి ఎంత ఖర్చు పెడుతుంది.

ఆర్ఎల్ఓ: ప్రభుత్వం ఒక విద్యార్థిపై ఐదు నుండి ఏడవ తరగతి వరకు రూ.30.64 పైసలు సంవత్సరానికి రూ. 950 లు, 8 నుండి 10వ తరగతి వరకు రూ. 36.66 లు ప్రతి విద్యార్థికి ఒక రోజుకు చెల్లిస్తుంది సంవత్సరానికి రూ.1100 లు ఇస్తుంది. ఇంటర్మీడియట్ కు రూ.50 లు సంవత్స రానికి రూ.1500లు ప్రతి విద్యార్థి పై ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.

నవతెలంగాణ: ప్రిన్సిపల్ దగ్గర వారికి కాంటాక్ట్ ఇస్తున్నారని ఆరోపణల గురించి

ఆర్ఎల్వో: అట్లాంటిది ఏమి లేదు కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్ ప్రక్రియ జరుగుతది.

నవతెలంగాణ: విద్యార్థులకు అందించే మెనూ గురించి.

ఆర్ఎల్వో: ఉదయం సాయంత్రం అల్పాహారం మధ్యాహ్నం భోజనం , వారానికి మూడుసార్లు ఎగ్స్ గుడ్లు వారానికి ఒక్కరోజు చికెన్, సాయంత్రం పాలు స్నాక్స్ అందజేయడం జరుగుతుంది.

నవతెలంగాణ: విద్యార్థులకు ప్రభుత్వం ఏమేమి ఉచితంగా అందజేస్తున్నది.

ఆర్ఎల్వో: ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, బూట్లు, దుస్తులు, ఉచితంగా అందజేస్తుంది

నవతెలంగాణ: విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మీ రిచ్చే సలహాలు

ఆర్ఎల్వో: మైనారిటీ గురుకులల్లో నాణ్యత మైన విద్యతోపాటు పౌష్టికరమైన భోజనం అందజేస్తుంది. నాలుగో తరగతి చదువుతున్న మైనారిటీ విద్యార్థులు గురుకులాల్లో చదివేందుకు దరఖాస్తు చేసుకోవాలి. నిరుపేద విద్యార్థులకు మైనార్టీ గురుకులాలు మంచి సువర్ణ అవకాశంగా భావించి, మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ జిల్లా సెంటర్ కేంద్రంలో శంభునిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న సాధారణ ఫీజులే కాక అదనంగా విద్యార్థుల దగ్గర నుండి ముక్కు పిండి ఫీజులను వసూలు చేస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులే అధికంగా చదువుతున్నటువంటి పరిస్థితి ఉందని, వారు ఫీజులు కట్టలేక ఇబ్బందిపడుతున్న పరిస్థితుల్లో ఉన్నారని అలాంటి విద్యార్థుల దగ్గర కాకతీయ యూనివర్సిటీ పెంచిన ఫీజులనే కాకుండా ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుండి అధికంగా ఫీజులు కళాశాలలో వసూలు చేస్తున్నాయన్నారు. అలాంటి కళాశాలల యాజమాన్యాలపై కాకతీయ యూనివర్సిటీ, విసీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, యశ్వంత్, అభినయ్, నాగరాజ్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల తీర్పును ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వాగతిస్తున్నా..



విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ ఐదేండ్ల పదవీ కాలంలో అన్ని రంగాలను అభివృద్ధి చేపట్టామన్నారు.అందుబాటులో ఉంటూ అభివృద్ధి అంటే ఎంటో చూపించామన్నారు. అనేక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అందజేశామని తెలిపారు. ప్రజలు అడకుండనే మరో పదేండ్లకు ఏదైతే అవసరమో గుర్తించి కేసీఆర్ ఆశీస్సులతో తీసుకొచ్చి ఫలాలను అందించామని తెలిపారు. అందుబాట్లో ఉండడం, అడకుండనే అభివృద్ధి చేయడం తప్పో తీర్పు ద్వారా అర్థచేసుకోవాల్సి వస్తుందని విచారణ వ్యక్తం చేశారు. ప్రజలు మారొచ్చుగానీ నేను మరవని బాధ్యతతో వ్యవహరిస్తామన్నారు.తనను ఓడించేందుకు వారిద్దరూ ఒకటైయ్యారని వారిలా నియోజకవర్గ ప్రయోజనాలను తాకట్టు పెట్టి పారిపోలేదని విమర్శించారు. తాను తీసుకొచ్చిన ప్రాజెక్టులను, జిల్లా ఆసుపత్రిని, మెడికల్ కాలేజ్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యత గెలిచిన వారిపై ఉందన్నారు. రాష్ట్ర స్థాయి ఇన్స్టిట్యూషన్‌లకు భూసేకరణ చేసి ప్రభుత్వానికి అప్పగించామని, గురుకులాల భవన నిర్మాణాలకు భూసేకరణ చేశమన్నారు. శాశ్వత భవనాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. టెక్స్‌టైల్ పార్కులో 3500ల మంది మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రత్యేక జివో తీసుకొచ్చామని తెలిపారు. దళిత బంధు, బీసీ బంధు, వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌డీఎఫ్ కింద 830 పనులను మంజూరు తీసుకొచ్చామని వాటిని రద్దు పర్చకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. పట్టణంలో ఆడిటోరియం, డ్రైయినేజీ, మంచినీటి సరఫరా పనులు దాదాపు పూర్తిగావచ్చిందని వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కోర్టు సాధనకు ప్రక్రియ చేపట్టామని వీటన్నింటిని తాజా ఎమ్మెల్యే బేషాజాలకు పోకుండా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల వెంటే ఉంటానని కార్యకర్తలను కంటిరెప్పాల కాపాడుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, నల్లా మనోహరెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, నామాల సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, గుంటి కిషన్, జక్క అశోక్, దార్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల సేకరణలో వేగం పెంచాలి: బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో వేగం పెంచి గడువు లోపు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని జీ డబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగ ళవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారిగా పన్నుల సేకరణ, దస్త్రాల పరిష్కారం మ్యుటేషన్, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.99.60 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.37.52 కోట్లు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి చెయ్యాలని అన్నారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.సర్కిల్ ల వారిగా పరిధి లో ఉన్న గృహాలు, పన్నుల సేకరణ, పెండింగ్, కమర్షియల్, నాన్ కమర్షియల్ వివరాలు ప్రతి బిల్ కలెక్టర్ వద్ద ఉండాలన్నారు. ప్రస్తుతం 37 శాతం మాత్రమే పన్నుల సేకరణ జరిగిందని,ఆర్ ఐ ల వారిగా పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, వచ్చే జనవరి 5 వ తేదీ నాటికి కనీసం 65 శాతం సేకరణ పురోగతి సాధించాలని , లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కమిష నర్ హెచ్చ రించారు.బడా బకాయిదారులకు నోటీ సులు జారీ చేయాలన్నారు. 100 బడా బకాయిదా రులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి వెంట పడి పన్ను లు వసూలు చేయాలని తెలిపారు. పన్నుల సేకర ణ త్వరితగతిన సాధించేలా రెవెన్యూ సిబ్బందిపై నిత్యం పర్యవేక్షణకు గాను ప్రత్యేక అధికారులను నియమించామని క్షేత్ర స్థాయిలో పన్ను సేకరిం చేలా పర్యావేక్షిస్తారని, పన్నుల సేకరణ ప్రగతి ప్రతి రోజు నివేదించాలని



ఆదేశించారు.మహా నగర పరిధిలో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది మ్యుటే షన్ అయిన కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ విధించి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.సిటీజన్ చార్టర్ ను పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసెస్మెంట్ తదితర వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కారం జరిగే విధం గా రెవిన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్లు పర్యవే క్షించాలని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమి షనర్ అనిస్ ఉర్ రషీద్, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ వసూళ్లలో పురోగతి సాధించాలి

ట్రేడ్ వసూళ్లలో పురోగతి సాధించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో పారిశుద్ధ్య అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో సమర్థవంతం గా నిర్వహించుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ట్రేడ్ వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ముందుకు వెళ్ళాలని, బల్దియా వ్యాప్తం గా 31482 ట్రేడ్ ల రూ. 9 కోట్ల 60 లక్షలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ. 2 కోట్ల 50 లక్షల వసూళ్ల మాత్రమే జరిపారని, అత్యధికం గా బకా యిలు ఉన్న ట్రేడ్ ల వసూళ్ల లక్ష్యంగా వసూళ్ల జరిపేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసి వసూళ్ల చేయా లని క్షేత్ర స్థాయి లో తాను కుడా ఆకస్మికంగా పర్య టించి ట్రేడ్ వసూళ్ల తీరును పరిశీలించడం జరుగు తుందని, చెల్లించక పోతే మునిసిపల్ చట్టం సెక్షన్ 264 ప్రకారం షాప్ ను సీజ్ చేసే అధికారం ఉం టుందని, సెక్షన్ 269 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష కూడా విధించవచ్చునని అన్నారు.ఈ నెల 20 వరకు సుమారు 14 రోజుల పాటు నగర పరిధి లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టి రోడ్ల శుభ్రత,డ్రైనేజీ లలో పేరుకుపోయిన చెత్త తొలగింపు జరగాలని, సంబంధించి డివిజన్ లోని స్థానిక కార్పొరేటర్ ల సమన్వయంతో నిర్వహించాలని, జీ పి ఎస్ అమ ర్చిన వాహనాలు, వాహనాల మరమ్మత్తుల సమా చారం అందజేయాలని తెలిపారు.దోమలను అరిక ట్టడానికి డివిజన్ లలో ఫాగింగ్ సక్రమం గా జరిగే లా హెల్త్ అసిస్టెంట్ లతో రివ్యూ నిర్వహించి సమ ర్థవంతంగా జరిగేలా చూడాలని కమీషనర్ ఆదేశిం చారు. ఈ సమావేశం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్, ఉప కమీషనర్లు రవీందర్, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల్లో ఉన్న వారికే మంత్రీ పదవీ కట్టబెట్టాలి : జూడా అసోసియేషన్

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కొలువైన నూతన ప్రభుత్వంలో వైద్య వృత్తిలో ఉన్న శాసనసభ్యుడికి ఆరోగ్యశాఖ మంత్రిగా నియమిస్తే బాగుంటుందని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వెల్లడించారు. మంగళవారం జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈసమావేశంలో నూతన ప్రభుత్వానికి వైద్య వృత్తిలో ఉన్న ఎమ్మెల్యేను ఆరోగ్యశాఖ మంత్రిగా నియమిస్తే బాగుంటుందని, ఒక వైద్యుడు మాత్రమే ఆరోగ్యం యొక్క అసలైన ప్రాముఖ్యతను అర్థం చేసుకోగలడని ఆ పదవికి న్యాయం చేయగలరని తమ అభిప్రాయాన్ని కొలువు తీరనున్న ప్రభు త్వానికి వ్యక్తపరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్నవారికి రోగుల బాధలతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది స్థితి గతులు, వారి పడే ఇబ్బందులు అన్ని తెలిసి ఉండడం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందు తుందన్నారు. వృత్తి ధర్మంలో భాగంగా వైద్యుడుగా ఉన్న ఎమ్మెల్యే వైద్య ఆరోగ్య శాఖకు న్యాయం చేయగలరని తమ



అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈసమావేశంలో జూడా అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనాథ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రదీప్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి: మేయర్



నవతెలంగాణ-వరంగల్

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా పరిధి 34వ డివిజన్ శివనగర్ లోని పల్లవి హాస్పిటల్ వద్ద కొనసా గుతున్న డ్రైన్ నిర్మాణ పనులను మేయర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానికంగా ఏర్పడ్డ డ్రైన్ నిర్మాణ సమస్యను పరిష్క రించడానికి పట్టణ ప్రణాళిక విభాగ అధికారుల సమ న్వయంతో పరిష్కరించి అట్టి పనులు కొనసా గించాలని అధికారులను ఆదే శించారు. మిగ్ జాం తుఫాను ప్రభావం తో వాతావరణ శాఖ నగరానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యం లో అధికారులు సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని భారీ వర్షం కురిస్తే నీరు సులువుగా వెళ్ళడానికి వీలుగా డ్రైనే జీలను ఎప్పటికప్పు డు శుభ్రం గా ఉండేలా చెత్తను తొలగించేలా చూడాలని ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్‌ను మేయర్ ఆదేశించారు. ఈకా ర్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొ రేటర్ దిడ్డి కుమారస్వామి, ఈఈ శ్రీనివాస్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ అనుమతి మేరకు జిల్లాలోని 76 ప్రభుత్వ పాఠశాలలో ఉచిత సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ చేపట్టుటకై అర్హులైన కరాటే మాస్టర్ నుండి దరఖాస్తులు కోరనైనదని జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవాణి ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. దరఖాస్తు తో పాటుగా విద్య అర్హతలు, కరాటే చెందిన అర్హతల పత్రం, పాస్పోర్టు సైజ్ ఫోటోలు, చిరునామా, ఫోన్ నెంబర్ తో పాటు శిక్షణలో ఇదివరకు ఉన్న అనుభవము పైన తెలి పిన వివరములు జతపరిచి దరఖాస్తులను ఈనెల 14 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా యువజన క్రీడల అధికారి వరంగల్ జిల్లా ఓసిటి స్టేడియం లక్ష్మి పురం వరంగల్ నందు అందజేయ వలెనని తెలిపారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

రహస్యంగా పేకాట ఆడుతున్న పలువురుపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం మండలంలోని బుధరావుపేట గ్రామంలో మోడల్ స్కూల్ సమీపంలో పలువురు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి నిర్వహించి వారి వద్ద నుండి రూ.మూడు వేల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి కి చెందిన జన్ను ప్రకాశం (70) కుటుంబానికి మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బియ్యాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రకాశం మృతిని స్థానిక నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు జన్ను అరుణాకర్, సుధాకర్, బాలరాజ్, సందీప్, చంటి, కొమురయ్యలు ప్రకాశం ఇంటికి చేరుకొని 50కేజీల బియ్యం అందించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

నేడు నెక్కొండలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం(నేడు) ఉదయం 10 గంటలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు పథకం అడిషినల్ ప్రోగ్రాం అధికారి జాకబ్ చెప్పారు. అక్టోబర్ మాసంలో గ్రామాల్లో సామాజిక తనిఖీ ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రజావేదికను వాయిదా వేసిందన్నారు. ఎంపిటిసిలు , సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండల కేంద్రంలోని దీక్షకుంట గ్రామంలో నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి విజయంపై పార్టీ శ్రేణులు కార్యకర్తలు బాణాసంచ కాల్చి సంబరాల్ను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమారస్వామి. పులి నవీన్. కొయ్యడ రాంబాబు బండారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో రైతుకు పొంచి ఉన్న ముప్పు



నవతెలంగాణ-ఖానాపురం

ఆరుకాలం కష్టించి పండించిన రైతుకు వర్షం నష్టం కలిగించే పరిస్థితిలో ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన మండలంలో ముసురుతో కురిసిన వర్షం కురుస్తుంది. రైతులు కల్లాలలో పోసుకున్న వరి ధాన్యాన్ని వర్షం నుండి కాపాడుకునేందుకు అనేక ఇక్కట్లు పడుతున్నారు. మండలంలో కొంతమేర పంట పొలాలు కోత దశలో ఉండగా, కొంత పంట పొలాలు కోసి ధాన్యాన్ని ధాన్యం కల్లాల్లో పోసి ఉంచారు. వర్షం ఇలాగనే కురిస్తే వరి కోత మిషన్ల సహకారంతో వరి పొలాలు కోసుడు కష్టమవుతుందని రైతులు అంటున్నారు. వర్షానికి కల్లాలలో ధాన్యం తడవకుండా రైతులు తాటిపత్రులతో కప్పి కాపాడుకుంటున్నారు. కురుస్తున్న వర్షానికి భూమి పదను కావడంతో కళ్ళం చుట్టు కాలువలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని బయటికి పంపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ దళారులను ఆశ్రయించి ధాన్యం అమ్ముతున్నట్లు తెలుపుతున్నారు. వర్ష ప్రభావం ఈ విధంగానే ఉంటే ధాన్యం తడిసి ముద్దాయి మొలకెత్తి రైతుకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

స్మార్ట్ సిటీ చిహ్నాలను పరిశీలించిన బల్దియా కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

స్మార్ట్ సిటీ కి చెందిన చిహ్నాలు(ఎంబ్లమ్స్) ను బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా మంగళవా రం ప్రధాన కార్యాలయం లో పరిశీలించారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వ మంత్రిత్వ శాఖ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్ వారి ఆదేశాల మేరకు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ సంబంధ అభివృద్ధి పనులు పూర్తయిన, కొనసాగుతున్న ప్రాంతాల్లో చిహ్నాల ను ఏర్పాటు చేయాలని సూ చించడం జరిగిందని, ఇట్టి నేపథ్యం లో బల్దియా పరిధి లోని రోడ్లు, ఫుట్ పాత్ లలో సుమారు 500 ప్రాంతాల్లో వీటిని ప్రదర్శించడం జరుగు తుందని కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ సంజయ్ కుమార్,డీ ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ వాయిస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ అజిత్ మహమ్మద్ నియామకం



నవతెలంగాణ-మట్టెవాడ

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్‌కి వాయిస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ అజిత్ మహమ్మద్ ఎన్నికయ్యారు. 2023-24 సంవ త్సరానికి గాను నూతన కార్యవర్గానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐఎంఏ డిస్టిక్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ అన్వర్ మియా, ఎన్నిక అవ్వగా వాయిస్ ప్రెసిడెంటుగా ఉస్మానియా ఆసుపత్రి అధినేత ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ అజిత్ మహమ్మద్ ఎన్నికయ్యారు. 2022-23 సంవత్సరానికి గాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ కి కోశాధికారిగా పనిచేసిన డాక్టర్ అజిత్ మహమ్మద్ తిరిగి 2023-24కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్‌కి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ శతాబ్ది కల నెరవేరింది



నవతెలంగాణ-గీసుగొండ

ప్రజల అండదండతో కాంగ్రెస్ దశాబ్ది కల నెరవేరిందని జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అన్నారు. మండలంలోని గట్టిగిందిపల్లి గ్రామంలో కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయ వోత్సవ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీకి పట్టాన్ని కట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలోఅభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు రుచి చూపిస్తామని ముక్తకంఠంతో అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని విధాల లబ్ది పొందుతారని బీఆర్ఎస్ పార్టీ మాటలతో ప్రజలు అధైర్య పదొద్దన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీకాంత్, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్, క్రాంతి, దాడి శివ, ప్రకాష్, రాజేశ్వరరావు, సంతోష్, కమలాకర్, ప్రభాకర్, అల్లం మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ శాసనసభ్యునిగా నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నా గెలుపుకోసం, పార్టీకోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. అతిత్వరలో నియోజకవర్గంలో ప్రతి ఒక ఓటర్‌ను కలిసి కతజ్ఞతలు తెలియ చేస్తానన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-శాయంపేట

సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసీపీఐ (యు) భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆశ్రఫ్ ఉస్మాన్ అన్నారు. మండలంలోని వసంతాపూర్ గ్రామంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పోటీ చేశామని, నైతిక విలువలు తమకే చెందుతాయని అన్నారు. ఎన్నికలలో తమకు ఓట్లు వేసిన ప్రజలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేదల, కార్మికుల పక్షాన ఎప్పటికీ ఉద్యమిస్తూనే ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నికలలో ముందు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజా ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని ఆమె హెచ్చరించారు.

అకాల వర్షంతో రైతన్న ఆగమాగం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న వర్షానికి మండలంలో పలు పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా మండలంలో వరి' పత్తి 'మరియు కూరగాయ పంటలు ఈ వర్షానికి దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో వరి కోతలు మొదలైన సందర్భంలో వర్షాలు పడుతుండటంతో వరి పంట నేలపై పడడంతో పాటు కోతలు సరిగా రావ అంటూ అలాగే యంత్రాలు నడవలేవని అంటున్నారు. కోసిన వడ్లను రోడ్లపై ఇతర ప్రదేశాల్లో ఆరబోసినప్పటికీ వర్షానికి తడిసి మొలకలు వచ్చే ప్రమాదం ఉందని రైతులు అంటున్నారు .పత్తి తీత సమయంలో వర్షాలు రావడంతో పత్తి నేలపై పడడంతో పాటు రంగు మారుతుందని రైతులు వాపోతున్నారు. వాతావరణ శాఖ వారు ఇంకా రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని తెలియజేయడంతో వర్షాలు ఇలానే కొనసాగితే పత్తి వరి మరియు ఇతర కూరగాయ పంటలకుఎక్కువ మొత్తంలో నష్టం జరిగే అవకాశము ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. .

రైతులకు భారీ నష్టం తప్పదా..? ముంచుకొస్తున్న మిచౌంగ్ తుఫాన్

నవతెలంగాణ-ఆత్మకూరు

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీనితో కోత కొచ్చిన వేల ఎకరాల వరి పంట నీటి పాలయ్యే పరిస్థితి ఏర్పడింది. వరి పంట తో పాటు పత్తి ,టమాట, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశాము. తీరా చేతికొచ్చే సమయంలో తుఫాన్ వల్ల పంటలు పాడైపోయె పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

రుద్రేశ్వరుడికి వైభవంగా తులసీదళ అర్చన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వేయిస్తంభాల రుద్రేశ్వ రాలయంలో పవిత్ర కార్తీకమాసం తతీయ సోమవారం మహావిష్ణు ప్రీతికరమైన మహాలక్ష్మీ అవతా రంగా కొలుస్తూ లక్ష తులసీదళా లతో తులసీ అర్చన నిర్వహించారు. ఆ లయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ ఉత్తిష్ట గణపతికి నారికేళ జలాభిషేం, రుద్రేశ్వరుడికి నమయ చమకాలతో సహస్ర కలశాభిషేకం అనంతరం 151 మంది భక్తులచే సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైభవంగా లక్ష తుల సీదళ అర్చన నిర్వహించారు. ప్రదోశకాల సమయంలో సాయంత్రం ప్రముఖ పురాణ ప్రవచకులు అన్నావఝ్జల సోమశేఖర శర్మచే కార్తీక పురాణ ప్రవచనం, టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వ హించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, పలువురు జిల్లా న్యాయమూర్తులు, ఎన్నికల అధికారులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

నేల సారవంతంగా ఉంటేనే పంట దిగుబడి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు పంట సాగు చేసే నేలలు సారవంతంగా ఉంటేనే అధిక దిగుబడి వస్తుందని ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్ పి యు మేనేజర్ ప్రియాంక రెడ్డి అన్నారు. మండలంలోని సూరంపేట గ్రామంలో ప్రపంచ నేల మత్తిక దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఏ విధంగా నేలలను కాపాడుకోవాలో వివరించారు. వ్యవసాయానికి మూల ఆధారమైన పంచభూతాలలో ఒకటైన నేలను ఆరోగ్యంగా కాపాడుకుంటే రైతుకు ఎక్కువ మేలైన దిగుబడులను అందిస్తుందని, లాభాల బాటలో పయనించవచ్చని తెలిపారు. నేలలో భూసారం పెరగాలంటే పచ్చి రొట్టె, సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. రసాయనకే ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేయాలని, ఏరువులను వినియోగించాలని అన్నారు. నేల యొక్క సారవంతమైన పొర కొట్టుకపోకుండా ఉండడానికి పొలం చుట్టూ బౌండ్ ప్లాంటేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోల్లెద్ల రజిత రఘుపతి రెడ్డి, రైతులు సాంబరెడ్డి, కార్తీక్ రెడ్డి, రజిత, వసంత, సమ్మక్క, సంధ్య, చైత్ర, సిబ్బంది ఎస్కే గౌస్, కుక్కల కల్పన, తరాల తిరుపతి, హిమబిందు, సునీల్ పాల్గొన్నారు.

తుఫాన్‌తో రైతులు విలవిల.. నేలకొరిగిన వరి పంటలు..

తడిసిన ధాన్యం కుప్పలు.. ఇబ్బందుల్లో రైతులు..



నవతెలంగాణ-పరకాల

మిగ్జామ్ తుఫాన్ తో ఉత్తర తెలంగాణపై ఎక్కువ ప్రభావం చూపడంతో ఎడతెరిపి లేకుండా పడుతున్న తుఫాన్ తో రైతులు పండించిన వరి పంట ,చేతికొచ్చి కోతకు సిద్ధంగా ఉండడం మరి కొంతమంది రైతులు కోస్తున్నడంతో కోసిన దాన్ని వరి పంట పొలాల్లోనే కుప్పలుగా పోసి ఆరబెట్టి న మరికొంతమంది రైతులు కొనుగోలు కేంద్రాల్లోకి తరలించి అమ్మేందుకు సిద్ధంగా ఉండి ఆరబెట్టడంతో అకాలముగా తుఫాన్ రూపంలో రైతుల కడుపుకోతకు గురి చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతూ ఆవేదన గురవుతున్న సంఘటనలు మంగళవారం పట్టణ కేంద్రం తోపు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో చోటుచేసుకుంది. మరో రెండు రోజులు భారీవర్షం ఉండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఏమి చేయలేక చేతికి వచ్చిన పంట వర్షపాలైందని దిగ్బ్రంధంలో రోదనలు మినంటున్నాయి. నేలకొరిగిన పంట నేలమట్టం అవడంతో సరైన దాన్యం వస్తుందో రాదు దిగులుతో దిక్కుతోచని స్థితిలో ఎలానైనా వరి కోయాలని ఆలోచనలో మరి కొంతమంది రైతులు కోత మిషన్ల దగ్గరికి పరుగులు తీస్తే దిగబడుతుంది, కోయలేము, సమయం పడుతుందంటూ వరి కోత మిషన్ యాజమాన్యం చెప్తుంటే ఏం చేయాలో అర్థం కాని అయోమయంలో రైతులు లేకపోలేదు .కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం ఐకేపీ సెంటర్ ద్వారా వడ్లు అమ్మే సమయంలో వర్షం తుఫాన్ గా మారడంతో కొనుగోలు చేయలేక ధాన్యం కుప్పలు తడిసి ముద్ద కావడంతో మొలకెత్తి పరిస్థితుల వస్తాయని, తడిసిన ధాన్యాన్ని కొంటారో, కొనరో కొన్న గిట్టుబాటు ధర వస్తుందో అనే ఆందోళనలో రైతులు లేకపోలేదు. మరో రెండు రోజులు వర్షం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు.

ఎమ్మెల్యే కూనంనేనికి సీపీఐ నాయకుల అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా/హనుమకొండ

కొత్తగూడెం నుండి సీపీఐ ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించిన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనమనేని సాంబశివరావును మంగళవారం హైదరాబాద్ లో జిల్లా సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్ లో కూనంనేని సాంబశివరావు ను కలిసి శాలువా, పూల బోకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కె ఆర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని ఎల్లో హెూటల్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అన్ని అర్హతలు ఉన్న కె ఆర్ నాగరాజు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరడం జరిగింది. అధిష్టానం కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 56 డివిజన్ నాయకులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, వాకిటి చందర్ రెడ్డి, రావుల వెంకట రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జైపాల్‌కు డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజమెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కటకం జైపాల్‌కు డాక్టరేట్ లభించినట్లు కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డాక్టర్ జైపాల్‌ను అభినందించి మాట్లాడారు. ఎంబీఏ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జైపాల్ కరీంనగర్ శాతావాహన యూనివర్సిటీలో మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి డాక్టర్ ఇ.మనోహర్ పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ ఆన్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ పవర్ సెక్టార్ యూనిట్స్ ఇన్ తెలంగాణ అనే శీర్షికన పరిశోధనా గ్రంథాన్ని సమర్పించినందుకు శాతవాహన యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. పవర్ సెక్టార్ యూనిట్లపై మానవ మూలధన నిర్వహణ పద్ధతుల ప్రభావాన్ని కనుగొనడంపై తన పరిశోధనలో నూతన ఆవిష్కరణలు చేయడమే కాకుండా "ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో అతను మూడు పరిశోధన పత్రాలను కూడా ప్రచురించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు కటకం జైపాల్‌ను కిట్స్ కళాశాల యాజమాన్యం, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంచార్జ్ ఎంబీఏ హెడ్ డాక్టర్ సునీత చక్రవర్తి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ప్యాకల్టీ హెడ్ డాక్టర్ నివేదిత, డాక్టర్ జి.రత్నార్, డాక్టర్ పి.సురెందర్, డాక్టర్ ఎస్.సారిక, శశాంక్, డీన్లు, వివిధ విభాగాల హెడ్‌లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంకోర్‌తో ఎస్సార్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం




నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో మంగళవారం ట్రిపుల్‌ఈ విభాగం, ఎంకోర్ టెక్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంకోర్ మేనేజింగ్ డైరెక్టర్ యూవి.సాయిశ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రిపుల్‌ఈ విభాగంలో పరిశోదనా అంశాలతో పాటు పవర్ సిస్టమ్ ప్రొటెక్షన్‌లో నూతన సాంకేతికతను, పరిశోధన అవకాశాలను వివరించారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ప్లేస్‌మెంట్స్, సెమినార్స్, ఇంటర్న్‌షిప్‌స, ఆర్‌అండ్‌డీ అవకాశాలు, ఇండస్ట్రి విజిట్లు విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ ట్రిపుల్‌ఈ విభాగం వారు ఈ ఎంఓయూ కుదుర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు నూతన టెక్నాలజీ నేర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ రామ్‌దేశ్‌ముఖ్, అసోసియేట్ ప్రొఫసర్లు డాక్టర్ ఏవివి.సుధాకర్, డాక్టర్ రాజబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జయగిరిలో జాతిపితకు ఘోర అవమానం

ఆందోళనలో గ్రామస్తులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని జయగిరిలో భారత జాతిపిత మహాత్మాగాంధీజీకి ఘోర అవమానం చోటుచేసుకుంది. గ్రామ నడిబొడ్డును ఉన్న గాంధీ విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల జాతికే అవమానమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. జయగిరి గ్రామ పంచాయితీకి సమీపంలోనే ఈ దుర్ఘటన చేసుకున్నప్పటికి ప్రజాప్రతినిధులు, అధికారులెవ్వరు గాంధీ విగ్రహ ధ్వంసం చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుతోనే కొంత మంది వ్యక్తులు మద్యం మత్తులో గ్రామ నడిబొడ్డున ఉన్న గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసి అవమాన పర్చి ఉంటారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అధికార పార్టీలో ఉన్న బీఆర్ఎస్ నాయకుల పనేనా..! లేక గుర్తు తెలియన వ్యక్తులా పనా..? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు గ్రామస్తులు చెబు తున్నారు. జాతిపితకు జరిగిన అవమానంపై కాంగ్రేస్ వాదులు తమ ఆవేదనను వ్యక్తం చేయడమే కాకుండా భారత జాతినే అవమాన పర్చి నట్లుగా భావిస్తున్నారు. ఈ ఘా తుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రేస్ వాదులు, గాంధీజీ అభిమానులు పోలీసులను వేడుకుంటున్నారు. ఈ విషయంపై పోలీసులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...

మద్యం మత్తులో లారీ డ్రైవర్ ఘాతుకం..

తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా లారీ అదుపుతప్పి జనావాసాల వైపు దూసుకెళ్లిన ఘటన సోమవారం భీమారంలో చోటు చేసుకొంది. దీంతో నాలుగు ద్విచక్రవాహనాలు నుజ్జునుజ్జు కాగా పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... గ్రేటర్ వరంగల్ భీమారం పరిధి కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారిపై కేపీ 32బీ 8074 నెంబరు గల లారీ డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా లారీని నడుపుతున్నాడు. ఈ క్రమంలో లారీ భీమారంకు రాగానే అదుపుతప్పి జనావాసాల మీదకు దూసుకెళ్లింది. దీంతో రోడ్డు పక్కనే పార్కింగ్ చేసిన నాలుగు ద్విచక్రవాహనాలతో పాటు పలువురికి గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ప్రమాదానికి గురైన వారిని వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు. మద్యం సేవించి వాహనాన్ని నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని జనం అప్రమత్తంగా లేకుండా పెను ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవించేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై పోలీసులు కఠిన శిక్షలు అమలు అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

చెన్నూరి రతన్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమారం గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ చెన్నూరి రతన్‌కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ చెన్నూరి రతన్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సీబీఐటీ ప్రొఫెసర్ కె.రాధిక మార్గదర్శకత్వంలో "ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ రికమండేడ్ సిస్టం పెర్ఫార్మెన్స్ బై స్పామింగ్ డిటెక్షన్ ఇన్ ఆన్‌లైన్ ఒపీనియన్స్ యూజింగ్ మిషన్ లెర్నింగ్" అనే అంశంపై ఈ పరిశోధన గ్రంథం పూర్తి చేసినందుకు ఉస్మానియ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.

పెంబర్తిలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

పట్టించుకోని ఎన్‌పీడీసీఎల్ అధికారులు..

భయాందోళనలో రైతులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రమాదాలు జరిగితే కాని స్పందించని అధికారుల పని తీరుతో జనం అల్లాడుతున్నారు. జనం పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికి ఉన్నతాధికారులు ఆ దిశగా ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే ఉరుకులు పరుగుల మీద ఉండే అధికారులు శాశ్వత నివారణ చర్యలు తీసుకోకపోవడంతో పదేపదే ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని పెంబర్తిలో వ్యవసాయ భూమి సాగు చేసుకునేందుకు వీలుగా పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబం ఒక వైపు వంగీ వేలాడుతున్న తీగలతో రైతులకు ప్రాణసంకటంగా మారింది. అయితే నాగారం సబ్ స్టేషన్ పరిధి కావడంతో సంబందిత విద్యుత్ ఇంజనీరింగ్ అధికారులు వేలాడుతున్న విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై విద్యుత్ అధికారులపై జనం మండిపడుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ సిబ్బంది, అధికారులపై ఎన్‌పీడీసీఎస్ ఉన్నతాధికారులు ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదకరమైన విద్యుత్ స్తంబాలు, వేలాడుతున్న విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనుల ఆలస్యంతో ప్రజలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలో పోగొట్టుకోవాల్సి వస్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా నోరులేని పశువులు విద్యుత్ ఘాతానికి గురై మృత్యువాతకు గురై రైతులు ఆర్థికంగా నష్టపోతున్నా సంబందిత అధికారుల్లో చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్యగా పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మండిపడుతున్నారు. ఇప్పటికైన సంబందిత ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నాగారం సబ్ స్టేషన్ పరిధి విద్యుత్ ఇంజనీరింగ్ అధికారితో పాటు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఆర్బిట్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎల్లాపూర్ ఆర్బిట్ ఈటెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. వరంగల్ పోచమ్మమైదాన్ కెమిస్ట్రీ భవన్‌లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలలో ఉత్తమ ప్రతిబకనబర్చి ఈ నెల 5, 6వ తేదీలలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులు ఎస్.సాత్విక్, ఎం.అభిరామ్, పి.అక్షర, జి.నిఖిల్, బి.రవితేజ, బి.ఆత్రేయలను కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జూడో కోచ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో వీధులన్ని నిర్మానుష్యం



నవతెలంగాణ-శాయంపేట

మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారాయి. ప్రజలెవ్వరూ బయటికి రాకపో వడంతో వీధులన్నీ బోసిపోయాయి. వ్యాపార సముదాయాలు వర్షంతో తెర చుకోలేదు. మండలంలో కురిసిన వర్షాలతో రైతులు అతలాకుతలమయ్యారు. వరి పంట చేతికి అంది వచ్చే తరుణంలో వర్షాలు కురుస్తుండడంతో పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మాందారిపేట గ్రామంలోని బొడ్రాయి ప్రాంతంలో నిల్వచేసిన వరి ధాన్యంపై టార్పాలిన్లు కవర్లు కప్పుకొని పంటను కాపాడుకున్నారు.

ఓవర్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



డివిజన్ కేంద్రంలో మంగళవారం ఆర్వోబి ఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగింది. పత్తి గింజలతో ఓవర్ లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా బోల్తా కొట్టింది. లారీ డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్ నియంత్రించి, రోడ్డుకు అడ్డుగా ఉన్న వాహనాన్ని తొలగించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | డిసెంబర్ 6, 2023 | www.navatelangana.com

రేవంత్ రెడ్డిని కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్




టీపీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేసులో ముందున్న రేవంత్ రెడ్డిని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాపరెడ్డి మంగళవారం హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల శాసనసభకు జరిగిన ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి కొమ్మూరి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓటింగ్ సరళిని, ఓటమి గల కారణాలను టీపీసీసీ అధ్యక్షులకు ప్రతాప్‌రెడ్డి వివరించారు.

40 ఏళ్ల కాంగ్రెస్ శ్రేణుల నిరీక్షణకు తెర

- 1983 చెన్నూరులో, 2023 పాలకుర్తిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా
- 2018లో టిఆర్ఎస్, 2023లో కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి

1983లో అప్పటి చెన్నూరు నియోజకవర్గంలో ఎగిరిన కాంగ్రెస్ జెండా, 2023 పాలకుర్తి నియోజకవర్గంలో తిరిగి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. అప్పటి చెన్నూరు నేటి పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల 40 ఏళ్ల నిరీక్షణకు తెలపండి. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాల ప్రజలు అప్పటి టిఆర్ఎస్ పార్టీకి 53,169 ఓట్ల ఆధిక్యతను ఇవ్వగా, 2023 సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 47,129 కోట్ల ఆధిక్యతను కట్టబెట్టారు. 2018లో 61 మండలాల ప్రజలు టిఆర్ఎస్‌కు అండగా నిలువగా అదే ఆరు మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీని కట్టబెడుతూ అండగా నిలిచాయి. 2018లో ఎర్రబెల్లి దయాకర్‌రావుకు 53,169 ఓట్ల మెజారిటీరాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి 23 ఎన్నికల్లో 1,35,214 ఓట్లను అత్యధికంగా సాధించుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి మండలంలో మొత్తం 51 వేల 39 ఓట్లు ఉండగా 45 వేల 145 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి 17,084 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 24,589 ఓట్లు లభించాయి. పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీకి 7505 ఓట్లు ఆధిక్యత సాధించింది. దేవరుప్పుల మండలంలో 36వేల 51 ఓట్లకు గాను 32వేల634 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి 44, 547 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీకి 15 వేల ఎనిమిది వందల ఎనభై రెండు ఓట్లు లభించడంతో దేవరప్పుల మండలం కాంగ్రెస్ పార్టీకి 1335 కోట్లు ఆదిత్యత లభించింది. కొడకండ్ల మండలంలో 28050 ఓట్లకు గాను 24192 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి 8737 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీకి 13,867 ఓట్లు వచ్చాయి. కొడకండ్ల మండలంలో ఐదువేల 130 ఓట్లు కాంగ్రెస్ పార్టీ ఆధిక్యతను సాధించింది. రాయపర్తి మండలంలో 45 వేల 75 ఓట్లకు గాను 41, 119 ఓట్లు పోలయ్యాయి.బీఆర్ఎస్‌కి 13536 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 24,009 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న రాయపర్తి మండలం కాంగ్రెస్‌కి అండగా నిలిచి పదివేల 473 ఓట్ల ఆధిక్యతను చాటి చెప్పి సత్తా చాటుకుంది. తొర్రూరు మండలంలో 66,285 ఓట్లు ఉండగా 53633 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్‌కి 16,382 ఓట్లు లభించగా, కాంగ్రెస్‌కి 33,899 ఓట్లు లభించాయి. తొర్రూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి 17,517 ఓట్ల ఆధిక్యతను తొర్రూర్ మండల ప్రజలు కట్టబెట్టారు. పెద్దవంగరలో 24990 ఓట్లకు గాను 21 వేల 633 ఓట్లు పోలియ్యాయి. బిఆర్ఎస్ పార్టీకి 7,481 ఓట్లు లభించగా, కాంగ్రెస్ పార్టీకి 11888 ఓట్లు లభించాయి. పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి 4407 ఓట్ల ఆధిక్యతను సాధించింది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఇచ్చిన తరహాలోనే పాలకుర్తి మండల ప్రజలు రెట్టింపుగా 2023లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. 2018లో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామాల్లో ఏర్పడిన గ్రూపు తగాదాలు, గ్రామస్థాయి లీడర్ల ఆగడాలను నివారించకపోవడంతో పాటు గ్రూపులను ప్రోత్సహించడమే ఓటమికి కారణమైందని పలువురు బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడుచున్నారు.



పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు

- ఎర్రబెల్లి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టారు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



2023 నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆదరించి అభిమానించి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం యశస్విని రెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించి అనేక కుట్రలు చేశారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గానికి ఝాన్సీ రెడ్డి వచ్చిన నాటి నుండి అడుగడుగునా అడ్డంకులే సృష్టించాడని తెలిపారు. ఝాన్సీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో అడుగు పెట్టింది మొదలు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఓటమి భయం పట్టుకుందని, అధికార దొర అహంకారంతో ఝాన్సీ రెడ్డి పౌరసత్వాన్ని రాకుండా అడ్డుకున్నాడని విమర్శించారు. అంతటితో వెనుకడుగు వేయని ఝాన్సీ రెడ్డి పౌరసత్వం రాకపోయినా భయపడలేదని ప్రజల సంక్షేమం కోసం పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని లక్ష్యంతో వారసురాలిగా నన్ను రంగంలోకి దింపిందని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ తిరస్కరించేందుకు కుట్రలు చేయడంతో పాటు కోర్టు నుండి నోటీసులు పంపించి కోర్టులో కేసు వేయించి తన అధికార బలాన్ని సర్వం ఉపయోగించాడని తెలిపారు. నామినేషన్లతో పాటు కోర్టులో విజయం సాధించానని ఆ రోజే ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమిని అంగీకరించాడన్నారు. నవంబర్ 28న ఎన్నికల ప్రచారం ముగియడంతో మరోమారు అధికారాన్ని ఉపయోగించి ఝాన్సీ రెడ్డి కుటుంబానికి నోటీసులు అందించాడని, నియోజకవర్గం నుండి ఝాన్సీ రెడ్డి దంపతులు వెళ్లిపోవాలని దయాకర్ రావుకు తొత్తులైన పోలీసులు నోటీసులు ఇవ్వడంతో పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజల్లో మరింత చైతన్యం పెరిగి కాంగ్రెస్‌కి అండగా నిలిచారని తెలిపారు. ముందుగానే ఓటమిని అంగీకరించిన ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని తెలిపారు. కొండనైనా బండనైనా పగులగొట్టాల్సింది ప్రజలేనని, కొండను ప్రజలే పగులగొట్టి పర్వతగిరికి పంపించారని తెలిపారు. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ఆశాలు అప్రమత్తంగా ఉండాలి

- డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష్

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలు రోగులపట్ల వివిధ రకాల వ్యాధులు అపరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష ఆదేశించారు. ఆషాడే పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ కురవి, మల్యాల,కేసముద్రంలలో ఆరోగ్య కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఆశ అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్, వ్యాధులను ముందస్తు గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. అదేవిధంగా 30 సంవత్సరాల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని పేర్కొంటూ, కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ప్రతి మంగళవారం, ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయించాలని అన్నారు. మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారితోను మూడు, నాలుగు పరీక్షలు ఏరియా హాస్పిటల్‌లో డాక్టర్లతో పరీక్ష చేయించుకోవాలని, ఏరియా హాస్పిటల్‌లో స్త్రీ వైద్య నిపుణులు ఉంటారని, అవసరమైతే స్కానింగ్ చేయించాలని అన్నారు. సాధారణ ప్రసవాలు అన్నీ కూడా పీహెచ్సీలలో చేయాలని, ఆశా కార్యకర్తలు, పిల్లలందరికీ టీకాలు వేయించాలని అన్నారు. రెండు వారాల మించిదగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించుకోవాలని, అవసరమైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని వీటిపై ఆశాలందరూ ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విరాజిత, డాక్టర్ అంబి కిషోర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్టార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డీపీఎంఓ రుక్మద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



యువత, నిరుద్యోగుల మద్దతుతోనే అధికారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

యువత నిరుద్యోగుల త్యాగాల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బంక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో బాగానే పని చేశారని, జనగామలో పార్టీని యువత ఎక్కువగా ఆదరించిందన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేసి ప్రతి ఒక్కరినీ కలిసి పార్టీకి మద్దతును కోరినట్లు చెప్పారు. రానున్న కాలంలో పార్టీ ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందే విధంగా యువత, నిరుద్యోగులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యూత్ కాంగ్రెస్ జనగామ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, నర్మట మండల కోఆర్డినేటర్ నరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు గంధమాల కమలాకరు, భైరవుని రఘు, భక్తుల శ్రీనివాసు తదితరులు పా%ుఱ%ల్గొన్నారు.



జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డికి నివాళులర్పించిన ఎంపీపీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ పాగల సంపత్ రెడ్డి సోమవారం గుండె పోటుతో మరణించగా మంగళవారం వారి స్వగృహం నందు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంతిమ యాత్రలోజనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, మండల ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు దిశ సభ్యులు భాగ్యలక్ష్మీ నాయకులు పాల్గొన్నారు.



సంపత్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మంగళవారం రాజవరంలో ఉన్న వారి నివాసంలో భౌతికకాయానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, లింగాలఘనపురం జెడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి గణేష్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన రాచర్ల రామయ్యా మరణించగా, మంగళవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల గణేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు కొలిపాక రమేష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మాచర్ల రఘు రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు కంసాని రాజి రెడ్డి, మంతెన ధర్మారెడ్డి, గాదె పురుషోత్తం, జనార్ధన్ రెడ్డి, గుండె రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో గొడిషల అచ్చయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అ కుటుంబ సభ్యులను పరామర్శించి తగిన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కుటుంబ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





రాజీనామాల పర్వం షురూ

- గ్రంథాలయ చైర్మన్ పదవికి రాజీనామా
- ఇంకా స్పందించని మార్కెట్ చైర్మన్‌లు

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ గెలవడంతో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతున్న నేపథ్యంలో నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు రాజీనామాలు ప్రారంభించారు. కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పదవులు రద్దు చేస్తూ జీవో జారీ చేస్తుంది. పరువు ఎందుకు తీసుకోవాలి అని కొంతమంది నామినేటెడ్ పదవిలో ఉన్న చైర్మన్లు ముందస్తుగా రాజీనామాలు సమర్పిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ పదవికి గుడిపూడి నవీన్ రావ్ రాజీనామా చేస్తూ లేక పత్రికలకు విడుదల చేశారు. డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తో రాజకీయ అనుబంధం ఉన్న నవీన్ రావు గత ప్రభుత్వ హయాంలో జిల్లా గ్రంథాల కమిటీ చైర్మన్‌గా నియామకం అయ్యారు. 2017 అక్టోబర్ ఆరో తేదీన ఆయన నియామకం అయ్యారు. అయితే ఆరోజు ఆయనకు ఇచ్చిన సర్క్యూలర్‌లో పదవీ కాలాన్ని పేర్కొనలేదు. దాంతో ఆయన నేటి వరకు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఆయన రాజీనామా చేయడంతో కమిటీ సభ్యులుగా ఉన్న నిమ్మల శ్రీనివాస్, బజ్జీర్ ఉమా మాలోత్ వెంకట్ లాల్, పెద్ది సైదులు, బిందె శ్రీనివాస్ పదవులు కూడా కోల్పోతారు. జిల్లాలో నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు రాజీనామాలు చేయడం ప్రారంభించారు. అయితే మహబూబాబాద్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు డైరెక్టర్లు ఇంకా స్పందించలేదు.దీంతోపాటు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు కూడా పదవులకు రాజీనామా చేయాల్సి ఉంటుంది..?

హై స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హుమన్ చైన్ ఫౌండేషన్, ఇండియా వారి సౌజన్యంతో పంపిన ఎన్ఎంఎస్ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ పుస్తకాలను, నోట్‌బుక్స్, పెన్నులను విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. రూపారాణి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడూతూ ఫౌండేషన్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటిరియల్స్ పంపిణీ చేసి ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాడరత్ మోహన్, డైరెక్టర్ జాటోత్ జయకృష్ణకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, యాకయ్య, ఇంషా, యాకు పాషా, కిషన్, యాదగిరి, సారాయణ, దేవేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

- కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో గల వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ఇసుక తరలింపు జరుగుతోందన్న పక్క సమాచారంతో కొందరు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు కలిసి సోమవారం రాత్రి కాశవాడ సమీప వాగులో ఇసుకను నింపుతున్న వహనంతో పాటు రెండు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై శ్రావణ్ కూమర్ సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





కనకయ్యను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలుపొందిన కోరం కనకయ్యను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ఖమ్మం మువ్వ విజయ్ బాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మహబూబాద్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామమూర్తి గౌడ్, డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, బానోతు రాము నాయక్, బానోత్ సుధాకర్ నాయక్, అభిరామ్ నాయక్ తదితరులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. భారీ వర్షాలకు తోడు చలిగాలులు వీస్తున్నందున ప్రజల అత్యవసరమైతేనే బయటకు రావాలన్నారు. మట్టి గోడలు, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నందున చెట్ల కింద కూడా ఉండరాదని రైతులు, పొలం పనులకు వెళ్లరాదని సూచించారు. తక్షణ సమాచారం కొరకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు అత్యవసర సమయాల్లో తగు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర



అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవాన్ని మండలంలోని చిన్నవంగర కస్తూర్బా బాలికల విద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాడిపెల్లి కృష్ణప్రసాద్ సహకారంతో, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తొర్రూరు ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మదర్ వాలంటరీ తొర్రూరు మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకుల గుర్తింపు కోసం వాదించడం, అభివృద్ధి కార్యక్రమాలలో స్వచ్ఛంద సేవను ఏకీకృతం చేయడానికి భాగస్వాములతో కలిసి పనిచేయాలన్నారు. తద్వారా శాంతి, అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సురేష్ బాబు, రాజేష్, చందు రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత అల్లకల్లోలం

రైతులను ముంచిన ముచౌంగ్ తుఫాను
కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
10000 కింటాల్లో తడిసిన ధాన్యం
చిరు వ్యాపారులకు తీరని వేదన
రోజంతా కురిసిన వర్షం





నవతెలంగాణ-మహబూబాబాద్

మిచాంగు తుఫాను అన్నదాతను ముంచింది ఏడతెరిపి లేని వర్షానికి అన్నదాతలు అతలాకుతలం అయ్యారు ఆరు నెలల పాటు శ్రమించి పండించిన ధాన్యం ముచాంగు తుఫాను కోరల్లో చిక్కుకుంది. వర్షం ఆగేది ఎప్పుడూ ధాన్యం ఎండేది ఎప్పుడు అధికారులు కొనేది ఎప్పుడూ మనకు డబ్బులు వచ్చేది ఎప్పుడు అంటూ అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. నిరంతర వర్షం మూలంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చిరు వ్యాపారులు రైతులు కూలీలు తీవ్ర ఇబ్బంది పడ్డారు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో మంగళవారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిసాయి. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది మహబూబాబాద్ జిల్లా లో కరుస్తున్న వర్షాలకు ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు కోసం ఆరపోసిన ధాన్యం వర్షం పాలైంది ఐకెపి కేంద్రం నిర్వాహకులు రైతులకు పూర్తిస్థాయిలో తార్పాలిటీ ఇవ్వకపోవడంతో రైతులే అదనకు డబ్బులు చెల్లించిటార్ పాలిండ్లు కొనుగోలు చేయవలసి వచ్చింది తార్పాలెంలో కొనుగోలు కోసం రైతులు ఒక్కొక్కరు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు ఖర్చు చేయవలసి వచ్చింది

156 కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1506 కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసింది.జిల్లాలో ప్రభుత్వం 216 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడానికి నిర్ణయించింది. ఎన్నికల మూలంగా హమాలీలు రాకపోవడంతో కేవలం 156 కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు ప్రారంభించారు. ఇప్పటికీ 18 వందల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లావ్యాప్తంగా 18 మండలాలలో 84,996 హెక్టార్ల ధాన్యం సాగు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలో గత 15 రోజులుగా ధాన్యం కోతలు ప్రారంభించారు. రైతులు భారీగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించారు. ఇంతలో వర్షం రావడంతో రైతులు ధరించి ధాన్యం 50 శాతం వర్షానికి గురైనట్లుగా తెలుస్తుంది.

ప్రజా జీవనం అతలాకుతలం

ముచౌంగ్ తుఫాను మూలంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజ జీవితం అతలాకుతలమైంది. జిల్లాలో వర్షాల మూలంగా భవన నిర్మాణ పనులు వరి కోతల పనులు నిలిచిపోయాయి. చిరు వ్యాపారులు కూరగాయలు పండ్లు ఫుట్‌పాత్ వ్యాపారులు వర్ష మూలంగా వ్యాపారం లేక తీవ్రంగా నష్టపోయారు. వర్షం కారణంగా రవాణా రంగ కార్మికులు నష్టపోయారు. జిల్లావ్యాప్తంగా తుఫాను ప్రభావం కొనసాగుతుంది.

వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి

మహబూబాబాద్‌లో 1.8 ఎంఎం, కొత్తగూడలో 1.2, బయ్యారంలో 0.6, గార్లలో 7.6, డోర్నకల్‌లో 6.4, కొరవిలో 4.8, కేసముద్రంలో 2.2, నెల్లికుదురులో 4.8, నరసింహులపేటలో 5.6, చిన్న గూడూరులో 6.4, మరిపెడలో 1.4, దంతాలపల్లిలో 6.6, తొర్రూర్‌లో 6.2, పెద్దవంగరలో 1.2 వర్షపాతం నమోదు కాగా జిల్లా వ్యాప్తంగా 56.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సాధారణ వర్షపాతం 3.6 గా నమోదైంది.

నమ్మిన వారే... రెడ్యానాయక్‌ను ముంచారా..?

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ ఘోర పరాజయం పాలైన విషయాన్ని ఆ పార్టీ శ్రేణులు తట్టుకోలేకపోతున్నాయి. రామచంద్రనాయక్ గెలుపు సాదాసీదాగా ఉంటుందని అందరు భావించినప్పటికీ. ఇంత మెజార్టీ వస్తుందని అనుకోలేదంటున్నారు. డాక్టర్ రామచంద్రనాయక్‌కు 1,15,587 ఓట్లు రాగా, రెడ్యానాయక్‌కు 62,456, ఓట్లు వచ్చాయి, సుమారు 53,131 మెజార్టీతో రామచంద్రనాయక్ గెలవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదని చర్చ జరుగుతుంది. డోర్నకల్ నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో పురుషోత్తమయగూడెం, బీచ్‌రాజుపల్లి, తండ ధర్మారం, గ్రామాలు మినహా, మిగతా అన్ని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ లీడ్ కొనసాగింది. ప్రజలు కసి కొద్దిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినట్లు తెలుస్తుంది, ఇది నిజమైనప్పటికీ నాయకులు ఒప్పుకోలేకపోతున్నాట్లు సమాచారం. బలమైనక్యాడర్, పుష్కలంగా ప్రతినిధులు ఉన్నప్పటికీ సరైన ఓటు పోలింగ్ సమకూర్చుకోలేక పోయినట్లు ఆ పార్టీ వర్గాలలో చర్చ జరుగుతుంది. అంతేగాక సత్యవతి రాథోడ్ అనుచరులతో రెడ్యానాయక్ తన వెంట వేసుకొని తిరిగిన వారు మనస్ఫూర్తిగా సహకరించారా లేదా అనేది కార్యకర్తలల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, ఉకల్ లాంటి గ్రామంలో ఇద్దరు బలమైన నాయకులు ఉండి "ఉప్పు -నిప్పు" ఏకమైన కాంగ్రెస్ మెజార్టీ వచ్చింది,పెద్ద ముప్పారం, పెద్ద నాగారం, రాజాపురం, పెద్దతండా, అయ్యగారిపల్లి, ఎల్లంపేట, జయ్యారం, ఉమ్మడి వీరారం, మరిపెడ మున్సిపాలిటీ, ఉమ్మడి తానంచర్ల గ్రామాలలో బలమైన నాయకులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి లిడ్ రావడంతో బిఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బతగిలింది. అంతేగాక నియోజవర్గంలో దళిత బంధు విషయంలో చేపట్టిన ప్రక్రియ దళితుల కుటుంబాల మధ్య చిచ్చు పెట్టినట్లు తెలిసింది. అది కూడా ఎన్నికల ముందు పంపిణీ జరిగినట్లయితే కొంతమేరకు లబ్ధిదారులు బిఆర్ఎస్ వైపు మొగ్గుచూసే అవకాశం ఉండేదని పలువురు భావించినట్లు ఆ పార్టీ వర్గాలలో చర్చ జరుగుతుంది. ఏదేమైనప్పటికీ తను వెంట ఉన్నవారే మోసం చేశారని బిఆర్ఎస్ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాంటి వారు ఎవరైనా ఉంటే ప్రక్షాళన చేసుకుంటే బాగుంటుందని బిఆర్ఎస్ నాయకులకు పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు.

రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వాలి : బైరు శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాద్ నియోజవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ విజయం పట్ల ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం చిన్న నాగారం గ్రామంలో మాట్లాడుతూ మండలంలోని ఇనుగుర్తి, చిననాగారం, మీత్య తండా, చెట్ల ముప్పారం, కోమటిపల్లి, అయ్యగారిపల్లి, పెద్ద తండా, గిరిజన తండాలలో ఓటర్లు అత్యధికంగా మురళి నాయక్‌కు ఓట్లు వేసి మెజారిటీ తీసుకువచ్చారు. అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీ స్కీములకు ఆకర్షితులై ఓటర్లు ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మురళి నాయక్ ని 50,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట తప్పని మడమతిప్పని నాయకుడైన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పగ్గాలు అప్పజెప్పి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందని ఆరు గ్యారెంటీ స్కీములను తప్పకుండా అమలు చేసి ప్రజల హృదయాలను గెలుచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, నాయని కొమరయ్య, దాసరి ప్రకాష్, చెడుపాక వెంకన్న, జల్లే అశోక్, బైరు శ్రీరాములు, చెడుపాక పెద్ద వెంకన్న, శీలం శ్రీను, బైరు సుధాకర్, వరిపల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



సొంత పనులకు జీపీ ట్రాక్టర్

సర్పంచ్ పై కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు

నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త, డంపింగ్, హరితహారం, ప్రకృతి వనం పనులకు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను మంజూరు చేసింది. కానీ దానికి భిన్నంగా మండలంలోని విస్సంపల్లి గ్రామ సర్పంచ్ భర్త వెంకటేశ్వర్లు అతని సోదరుడు మంగపతి రావు తమ ట్రాక్టర్‌గా వ్యవహరిస్తూ, స్వంత పనులకు వాడుకుంటున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సోమవారం రాత్రి సర్పంచి భర్త అతని సోదరుడు తమ వ్యవసాయ పొలంలో వరి కోత యంత్రం ద్వారా కోసిన ధాన్యంను జీపీ ట్రాక్టర్లో పోసి వారి స్వగృహమునకు తరలిస్తున్న క్రమంలో గ్రామస్తులు అడ్డుకొని జిపి ట్రాక్టర్లు సొంత పనులకు వాడుకోవడం ఏంటని ప్రశ్నించగా వారి పట్ల దుర్భగా ప్రవర్తించారని గ్రామస్తులు వాపోయారు. గ్రామ కార్యదర్శి వెంకన్నను వివరణ కోరగా జీపీ ట్రాక్టర్ తీసుకువెళ్లడానికి ఎవరికీ అనుమతులు లేవని అన్నారు. తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రాత్రి సమయంలో తీసుకెళ్లారని తెలిపారు. ఇదే విషయంపై స్థానిక ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ కు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు బొమ్మలింగన్న శ్రీశైలం, శ్రీను, మధు, శ్రీను తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవ యువభారత్ యూత్ నాయకుడు బాదావత్ సురేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంఆర్‌పి పెద్ద తండా గ్రామానికి చెందిన నవ యువభారత్ యూత్ నాయకుడు బాదావత్ సురేష్ తెలిపారు. మండలంలోని ఎంఆర్‌పి పెద్దతండ గ్రామంలో మంగళవారం నవ యువభారత్ యూత్ ఆధ్వర్యంలో 12 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చలి తీవ్రత రోజులకు పెరిగి నిరుపేద వృద్ధులు చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నందున, నిన్న ఇవాళ వర్షాలు పడుతున్నందున ఇంకా చలి ఎక్కువగా ఉన్నందున నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధులను కాపాడేందుకు తన వంతు కృషిగా దుప్పట్లో దుప్పట్లను అందించుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కొన్ని కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నవ యువభారత్ యూత్ కమిటీ మెంబర్లు నవీన్, విజయ్, బాలకృష్ణ, నెహ్రూ, వెంకన్న, నరేష్, సురేష్, తరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అంచనాలు తలకిందులు..!

ఎన్నికల ఫలితాలపై అంతర్మధనం
ఓటరు తీర్పుపై పోస్టుమార్టం

నవతెలంగాణ-తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయ్యాయి. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి షాకిస్తూ కాంగ్రెస్ విజయం సాధించింది. పోరాటాల గడ్డ చైతన్య స్ఫూర్తి కలిగిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజల తీర్పు ప్రతి ఎన్నికల్లో విలక్షణంగా ఉంటుంది. రాజకీయ చైతన్యం కలిగిన ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడు ఎవరిని గెలిపిస్తారో అంచనా వేయడం కష్టమనే చెప్పాలి. తప్పనిసరిగా ఓడిపోతారు అనుకున్నా అభ్యర్థిని గెలిపిస్తూ, గెలిచి తీరుతాడు అనుకున్న అభ్యర్థిని ఓడిస్తూ నియోజకవర్గ ఓటరు అందరి అంచనాలను తలకిందులు చేస్తుంటారు. అసెంబ్లీ చరిత్రలో నాటి నుంచి నేటి వరకు ఎప్పుడు నియోజకవర్గాల పునర్విభజన జరిగినా పాలకుర్తి జనరల్ స్థానం గానే కొనసాగుతుంది. దీంతో ఇక్కడ రెడ్డి.. రావు (వెలమ) సామాజిక వర్గాలకు చెందిన నేతల మధ్యనే ప్రధాన పోటీ ఉండేది కానీ వెలమ సామాజిక వర్గానికి చెందిన నేతలే రాజకీయ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2003 అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘోర పరాజయం పాలయ్యారు. అయితే నియోజకవర్గంలో ఓటమికి గల కారణాలపై ఎన్నికల ఫలితాలపై విశ్లేషణలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్ల జాబితా ముందు వేసుకొని దాము ఎక్కడ ఫెయిల్ అయ్యామనే దానిపై నాయకులు పోస్టుమార్టం షురూ చేశారు. ఓట్లను రాబట్టుకోవడంలో అంచనాలు ఎక్కడ తప్పయో దానిపై గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

బూతుల వారీగా ఓట్లపై అంతర్మధనం...

పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఫలితాలపై పోస్టుమార్టం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా వచ్చిన ఓట్లను పరిశీలిస్తున్నారు. ఫలానా గ్రామంలో తమకు మెజార్టీ వస్తుందని భావించిన నాయకులకు ఓటర్లు సాగిస్తూ ప్రత్యర్థి పార్టీకి అండగా నిలవడంపై ఆందోళనలో పడ్డారు. ఆయాచోట్ల తమకు ఓట్లు ఎందుకు తక్కువ పడ్డాయి, ప్రత్యర్థి పార్టీకి ఏ విధంగా పెరిగాయి అనే దానిపై సమాచారం సేకరిస్తున్నారు అయితే ఆయా పార్టీల ద్వితీయశ్రేణి నాయకులు క్షేత్రస్థాయిలో సక్రమంగా పనిచేయకపోవడం, పోల్ మేనేజ్మెంట్‌లో వైఫల్యంతోనే తాము గెలుపునకు దూరమయ్యామా అని నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఆయా పార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకులు ఉన్న చోట కూడా పార్టీ ఓట్ల పరంగా వెనుకబడి పోవడానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. ఓటరు నాడిని అందుకోవడంలో ఆయా పార్టీలు అంతగా సఫలీకృతం కానట్లుగా స్పష్టం అవుతుంది.

ఓటరు పల్స్ పట్టుకోవడంలో విఫలం...

పాలకుర్తి నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి.బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఓటర్లు సైతం ఆయా పార్టీలన్నింటికీ జై కొట్టారు. బీఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు, కాంగ్రెస్ పార్టీ నుండి ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి పలు బహిరంగ సభలకు హాజరయ్యారు. ఈ సభలన్నింటికీ ఎక్కువగానే జనం హాజరయ్యారు. ఈ సభలన్నింటికీ జనం ఆయా పార్టీల నాయకులు ఆశించిన దానికంటే ఎక్కువగా నే వచ్చారు. ర్యాలీలకు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో అభ్యర్థులు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేశారు. అయితే ఆ స్థాయిలో ఓట్లను రాబట్టుకోలేక పోయామని అభిప్రాయాన్ని నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

సైనిక్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

కోరుకొండ సైనిక్ స్కూల్లో విద్యనభ్యసించేందుకు 6, 9 తరగతులలో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.ఈ మేరకు జిల్లా షెడ్యూలు కులంల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6, 9 తరగతులలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌టీఏ.ఏసీ.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలియజేశారు. మిలటరీ ఓరియంటెడ్ ఎడ్యుకేషన్ను అందించాలన్న లక్ష్యంతో దేశవ్యాప్తంగా సైనిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులను విద్యాపరంగా శారీరకంగా మానసికంగా నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రమాణాలకు తగినట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.సైనిక స్కూల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసే విద్యార్థులు ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి , 8వతరగతిలలో చదువుతున్న బాల బాలికలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా పేర్కొన్నారు. ఆరో తరగతిలో ప్రవేశాల కొరకు తేదీ 31.3.2024 వరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని అదేవిధంగా 9వ తరగతిలో ప్రవేశాలకు 31.3.2024 వరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు ఫీజు జనరల్ లేదా డిఫెన్స్ విద్యార్థులు 650 రూపాయలు చెల్లించాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 500 రూపాయలు చెల్లించాలని తెలిపారు.ఎంపిక విధానం రాత పరీక్ష ఇంటర్వ్యూ వైద్య పరీక్షల ద్వారా ఉంటుందన్నారు దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకునేందుకుగాను ఈనెల 16వ తేదీ ఆఖరి తేదీగా తెలియజేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడవద్దు...

• రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని, ఎర్రబెల్లి దయాకర్ రావు అండగా ఉంటారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తున్నామని, ఫలితాలు, జయాపజయాలు ఎలా ఉన్నా ఎల్లప్పుడూ ఎర్రబెల్లి ప్రజల పక్షానే నిలబడి ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎర్రబెల్లి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరి రావు, ఎఫ్‌ఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, జ్ఞానేశ్వర చారి, కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, పాకనాటి సునీల్ రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ ఎండీ ముజీబుద్దీన్, ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, మల్లికార్జున చారి, పసులేటి వెంకట్రామయ్య, ఓరుగంటి సోమ నర్సయ్య, మైలపాక యాకయ్య, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





నేల, నీటి సంరక్షణతో సమాజాభివృద్ధి

• ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

నేల నీటి సంరక్షణతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం నేల రక్షణపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నేల చెడును అరికట్టాలని సూచించారు. పరిమితికి మించిన ఎరువుల వినియోగంతో నేలలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. నేల చెడును అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నేల చెడును సమర్థవంతంగా అరికడితేనే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. పంటల సాగు సరళిని, సేంద్రియ ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. భూసార పరీక్షలు చేపడుతూ రైతులు దానికనుగుణంగా పంటల సాగు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, టకీం పాషా, అంజయ్య, యాకయ్య, వెంకన్న, షౌకత్ అలీ, విజయ్ కుమార్, గౌరీశంకర్ సువర్ణ, కరుణ, హైమ పాల్గొన్నారు.

యశస్విని గెలుపు యువతకు స్ఫూర్తిదాయకం : సోమన్న

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలుపు నియోజకవర్గ మార్పుకు మలుపు అని, నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరావత్ సోమన్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి భారీ మెజారిటీతో గెలుపొందిన మామిడాల యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ బానోతు చిరంజీవి ఆదేశాల మేరకు మంగళవారం డివిజన్ కేంద్రంలో ని దుబ్బ తండాలో సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, తొలిసారి ఎంతో భవిష్యత్తు ఉన్న యువతికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నూతన ఎమ్మెల్యే అంకితభావంతో పని చేయాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. యశస్విని రెడ్డి అత్తామామలు ఝాన్సీ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డిలు ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి సేవా పరంపరను యశస్విని కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్, అధ్యక్షులు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ధరావత్ దేవేందర్ నాయక్, బిచ్చా నాయక్, వాసు నాయక్, దేవేందర్ నాయక్, శ్రీను నాయక్, భీమా, ధరావత్ జమున, ధరావత్ లక్ష్మి, పోనా నాయక్, మంగళపల్లి యాకయ్య, సుజాత, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సంస్కృత కార్యక్రమాలు





నవతెలంగాణ-గార్ల

విద్యార్థులలో దాగివున్న కళారూపాలను బయటికి తీసేందుకు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జైస్ అన్నారు.స్థానిక నిర్మలా హైస్కూలులో రెయిన్ బో నిర్మలా హైస్కూల్ ఆర్ట్స్ ఫెస్టా 2023-24 సంవత్సరానికి గాను వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జైస్ మాట్లాడుతూ పాఠశాలలో నిరంతరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు చదువు, ఆటలతో పాటు సంస్కృత రంగంలో ప్రావీణ్యం కలిగి ఉండేందుకు ఈ సం స్కృత కార్యక్రమాలు దోహద పడతాయని చెప్పారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం,డిబేట్, క్విజ్, వకృత్వ పోటీ లు,ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, మిమిక్రీలతో పాటు ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్‌కు అనుగుణంగా క్లాసికల్ డ్యాన్స్‌లు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను,సహ విద్యార్థులను ఆకట్టుకున్నాయి.ముందుగా ప్రిన్సిపాల్ జైస్ జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృత కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిస్టర్ శాలెటి సినీ జర్లిన్, రోస్మిన్ జెన్ని, నాగమల, ప్రవీణ్, రవి, బాల స్వామి, శేఖర్, సురేందర్, శివకృష్ణ, నరేష్, శ్రీనివాస్, పవన్, శిరోమణి, వాణి, సాహితీ, సరిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు లింగమూర్తి రాజీనామా

నవతెలంగాణ-పెద్దవంగర



ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్ రావు గత ముప్పై ఏళ్లగా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రబెల్లి ఓడిపోవడం జీర్ణించుకోలేక తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు పెద్దవంగర గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా తీర్పుకు శిరసా వహించి, నైతిక బాధ్యతతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | డిసెంబర్ 6, 2023 | www.navatelangana.com

సీఆర్పీఎఫ్ బలగాలకు ఘనంగా వీడుకోలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం పసరకు విచ్చేసిన కేంద్ర పార మిలటరీ బలగాలకు మంగళవారం పసర సీఐ శంకర్, ఎస్సై ఎస్.కె మస్తాన్ సమక్షంలో ఘనంగా వీడ్కోలు ఇవ్వటం జరిగింది. యాప్ 11 కంపెనీకి చెందిన సిఆర్‌పిఎఫ్ దళం గత నెల 23న పసరకు రావటం జరిగింది. దాదాపు 13 రోజులు వారందరు ఎన్నికలకు సంబంధించి వివిధ రకాల విధులలో పాల్గొని ఎన్నికలు సజావుగా జరగటంలో కృషి చేయటం జరిగింది. ఇందుకు గాను వారికి పసర సీఐ శంకర్, ఎస్సై మస్తాన్‌లు ములుగు జిల్లా తరుపున మెమెంటో అందజేశారు. ఎన్నికల 13 రోజులు కలిసి పనిచేసిన పని అందరము తీపిగా గుర్తుంచుకుందామని, ఒకరికొకరు ఆప్యాయంగా వీడుకోలు పలికారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు



నవతెలంగాణ-మంగపేట

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క గెలుపును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకుంటున్నాయి. సోమవారం రాత్రి మండలంలోని రాజుపేట గ్రామంలో భారీ విజయోత్సవ ర్యాలీ చేశారు. టపాసులతో ఘనంగా పండుగలాగా విజయోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఎలక్షన్ బాధ్యతలను తనపై వేసుకుని మండలంలో కాంగ్రెస్‌కు భారీ ఓటింగ్ పడడంలో కీలపాత్ర పోషించిన జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లిపల్లి శివప్రసాద్‌ను పార్టీ కార్యకర్తలు, నాయకులు గజమాల, శాలువతో సన్మానించి విజయానికి గుర్తుగా కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీతక్క అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు



ఎమ్మెల్యే సీతక్క | ములుగులో కలెక్టర్ పర్యటన... | ఎస్పీ... | తాడ్వాయిలో కలెక్టర్ పర్యటన...

ప్రజలను అప్రమత్తం చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

మిచాంగ్ తుఫాన్ ముంచుకొస్తుందనీ ములుగు జిల్లా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలనీ ఎమ్మెల్యే సీతక్క సూచించారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రం పై పడిందనీ ఈ ఎఫెక్ట్‌తో రాష్ట్రంలో సోమవారం నుండి ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ములుగు జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించారనీ ములుగు జిల్లా కలెక్టర్‌తో అధికార యంత్రాంగం అప్రమత్తం అయి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు .ఇంకా రెడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని గోదావరి తీరా ప్రాంత ప్రజలు దయచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని అవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని జిల్లా అధికార యంత్రాంగం ఎలాంటి నష్టాలు జరగకుండా నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని రైతుకు ఆధైర్య పడవద్దు కల్లాలో ఉన్న వరి ధాన్యంతో పాటు ఇతర పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,ప్రజలందరినీ ఎప్పటికప్పుడు అధికారాలు అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన...

మీచాంగ్ తుఫాన్ ప్రభావం మరో రెండు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. గతంలో కురిసిన వరదల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగడంతో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా కలెక్టర్ అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరతో పాటు డిఈ రఘువీర్, ఏఈ ప్రమోద్‌లతో కలిసి కలెక్టర్ కొండాయి వంతెనను పరిశీలించారు. అనంతరం స్థానిక సర్పంచ్ కాక వెంకటేశ్వర్‌తో మాట్లాడి దొడ్ల, కొండాయి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన సమాచారం ఇవ్వాలని సర్పంచ్కు సూచించారు. అనంతరం ఊరటం మీదుగా మేడారం తాడ్వాయి గ్రామాలకు చేరుకొని ఈ మార్గంలోని పలు వంతెనలను, వాగులను కలెక్టర్ పరిశీలించారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి : ఎస్పీ

తుఫాన్ పట్ల ప్రజలతో పాటు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ఘూష్ ఆలం కోరారు. వాతావరణ శాఖ ద్వారా మైచాంగ్ తుఫాను హేచ్చరికలు జారీ అయినందున భారీ వర్ష పాతంతో పాటు ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు వైర్లు, చెట్లు విరిగి పడే ప్రమాదం ఉన్నందున అవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని ములుగు జిల్లా ప్రజలకు ఎస్పీ హెచ్చరించారు. వరద ముందస్తు చర్యల్లో భాగంగా ములుగు, ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో ఒక్కోటి డీడీఆర్ఎఫ్ (డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్- జిల్లా విపత్తు రక్షణ బృందం) టీమ్‌ను ఉంచడం జరుగుతుందని వీరితో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం తాడు, ట్యూబ్‌లు, విజిల్స్, టార్చ్ లైట్లు, పెట్రోల్, వుడ్ కట్టర్స్ తదితర ప్రాథమిక వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలి. స్టేషన్ హౌస్ అధికారులు వారి వారి పరిధిలో తుఫాను సంబంధిత సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని పొందడంలో చురుకుగా వ్యవహరించాలని రోడ్ల పై చెట్లు విరిగి పడితే వాటిని తొలగించడానికి తగు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జంపన్న వాగు, గుండ్లవాగు, ప్రధాన చెరువులు, గోదావరి నది పరిసరాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమతంగా ఉండాలని భారీ వర్షపాతం నమోదు అయితే వెంటనే దగ్గరలోని ఎత్తైన సురక్షిత ప్రదేశానికి చేరుకోవాలని ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా జిల్లా ఎస్పి కోరారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు

మంగపేట : మిచాంగ్ తుఫాను కారణంగా కురుస్తున్న అకాల వర్షాలతో మండల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోత కోసిన వరి ధాన్యంను వర్షం బారి నుండి కాపాడుకోవడానికి సరియైన పరధాలు లేక నానా తంటాలు పడ్డారు. కల్లాల్లో ఆరబోసిన పంట తమ కళ్ళ ముందే తడుస్తుంటే దైన్యంగా చూస్తూ ఉండిపోయారు. కోత కోసిన ధాన్యం ఒక వైపు తడుస్తుంటే ఇంకా కోయాల్సిన పంట ఎక్కడ నేల వాలుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మరొక రోజు వర్షం ఇలాగే కురిస్తే కోతకొచ్చిన పంట నేల వాలి కోత కోయడం కష్టమని, ధాన్యం మొలకెత్తితే అమ్ముకోవడానికి తినడానికి పనికిరాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం మూలంగా ఇన్నాళ్లు పడ్డ కష్టం వృథా అవ్వడమెగాక పెట్టిన పెట్టుబడి రాక అప్పుల్లో కురుకుపోతామనే భయం వ్యక్తం చేస్తున్నారు.

మిచౌంగ్ తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

తాడ్వాయి : మండలంలోని ప్రజలు మిచౌంగ్ తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరికలు జారీ చేసిందని, ప్రజలు ముందుగానే కొన్నిజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తుఫాన్ ప్రభావం తగ్గే వరకు పంచా యతీ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండి పర్యవేక్షించాలని అన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాలను తాకరాదని, మండలంలోని చేపలు పట్టేవారు వెళ్ళరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమొస్తేనే బయటికి రావాలి తప్ప, లేకపోతే బయటకి రావద్దని సూచించారు. ముఖ్యంగా మండలంలోని జంపన్నవాగు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆహారం, తాగునీరు, మందుల సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తుఫాన్ వల్ల విద్యుత్, రవాణా, సమాచార, కమ్యూనికేషన్ల వ్యవస్థ దెబ్బతింటే సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలో నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్, ఓహెచ్ ఎస్ఆర్ లార్వాలు అభివృద్ధి కాకుండా చల్లాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి ఆరోగ్యం బాగా లేకపోయినా మెడికల్‌క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఊరట్టం టూ కొండాయి రోడ్డును పరిశీలించిన కలెక్టర్

నేడు రేపు రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ తుఫాన్ వర్షాల నేపథ్యంలో ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండలంలోని మేడారం సమీపంలోని ఊరట్టం టూ కొండాయి రోడ్డును, కొండేటి వాగు పై నూతనంగా నిర్మించిన లో లెవెల్ రోడ్డాంను, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంగిపోయిన కొండాయి బ్రిడ్జిని పరిశీలించారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రంగా పెరిగితే, కొండాయి, మల్యాల, కొత్త కొండాయి, జంపన్న కాలనీ తదితర గ్రామాల ప్రజలకు అంతరాయం ఏర్పడితే, ఆ ప్రజలను ఊరటం, లేదా మేడారం గ్రామాలకు తరలించడానికి ఊరట్టం రోడ్డు మార్గాన్ని, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. గతంలో తుఫాను సందర్భంగా కొండాయి గ్రామంలో ఐదుగురు మతిచెందగా అలాంటి సన్నివేశం పునరావత్తం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో ములుగు జిల్లా అను రెడ్ అలర్ట్ ప్రకటించినట్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా జంపన్న వాగు పొడుగుతా ఉన్న గ్రామాల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప బయటకి రాకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లాలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఆర్ అండ్ బి అధికారులు ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ రఘువీర్, ఏఈ ప్రమోద్, కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ పిన్నింటి యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

మిచౌంగ్ తుఫాన్ కారణంగా తడిసిన వరిధాన్యం

కన్నీరు పెట్టుకున్నఅన్నదాతలు...

కన్నాయిగూడెం : పంట చేతికందే దశలో మిచైన్ తుఫాన్ రైతు వెన్ను విరిచింది.ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికందివచ్చే సమయంలో కళ్ల ముందే నీటిపాలవుతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతేడాది కోతల సమయంలో అకాల వర్షాలకు చేతికొచ్చిన పంట నీటిపాలైతే.. ఈ ఏడాది తుఫాను రూపంలో వణికిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు యంత్రాల సహాయంతో కేవలం యాభైశాతం మాత్రమే కోతలు కోయగా, మిగిలిన రైతులు తుఫాను హెచ్చరికలతో కోతలు విరమించారు. మంగళవారం ఈదురు గాలులకు పంట చేలు నేలకొరగాయి.రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధరను ఇవ్వాల్సిందిగా కన్నాయిగూడెం మండల రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

రైతుల పాలిట శాపంగా మారిన మోచింగ్ తుఫాన్

గోవిందరావుపేట : మోచ్చింగ్ తుఫాన్ రైతుల పాలిట శాపంగా మారింది. మంగళవారం మండల వ్యాప్తంగా తుఫాను ప్రభావంతో వర్షం విస్తారంగా కురిసింది. రైతులు కోసిన ధాన్యాన్ని ఆరబోసుకోలేక నానా తంటాలు పడ్డారు. ఒక దశలో రాసులుగా పోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు బావురుమన్నారు. కోసిన వరి పనులు తడిసిపోవడంతో ఉసురుమన్నారు. కోసేందుకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలు నేల కరుచుకుని పడిపోవడంతో రైతులు కుదేలయి పోయారు. మరో రెండు రోజులపాటు తుఫాన్ ప్రభావం ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు దిగాలు పడుతున్నారు. మరో రెండు రోజులు వర్షం కురిస్తే కోయకుండానే ధాన్యం వరి గొలుసులోనే మొలకెత్తుతుందని ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం రాశులపై పూర్తిస్థాయిలో కప్పేందుకు టార్పాలిన్స్ లేవని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల వారు రైతులకు సరిపడా టార్పాలియన్స్ అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి : సీఐ శంకర్

తుఫాన్ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు లోతట్టు ప్రాంతాల గ్రామాలను ఎస్ఐ ఎస్ కె మస్తాన్ కలిసి సీఐ శంకర్ పరిశీలించి ప్రజలకు పలు సలహాలు సూచనలు చేశారు. వరద ముంపుకు గురైన అభ్యుదయ కాలనీ, ప్రాజెక్ట్ నగర్ ప్రాంతాలను పసర సీఐ శంకర్ మరియు ఎస్సై మస్తాన్‌లు సందర్శించారు. గత అనుభవాల దశ్య వరద తాకిడి పెరుగుతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ సందర్భంగా సూచనలు చేయటం జరిగింది. తుఫాన్ తగ్గేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ప్రమాదం అని పిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. యువకులు ఎవరు ఈతకు, చేపలు పట్టుటకు వాగుల వద్దకు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, ఎవరైనా ముంపు ప్రాంతాల వారు వరద తాకిడిని బట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్ల వలిసి ఉంటుందన్నారు.

వ్యవసాయ రంగంలో స్పిక్ సేవలు అభినందనీయం : సాంబశివారెడ్డి

నవతెలంగాణ-మంగపేట

వ్యవసాయ రంగంలో స్పిక్ ఫర్టిలైజర్స్ కంపెనీ సేవలు అభినందనీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ ఆధ్వర్యంలో స్పిక్ వరంగల్ రీజనల్ మేనేజర్ షేక్ ముల్లా సుభాన్ అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు సాంబశివరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్పిక్, గ్రీన్ స్టార్ ఎరువుల సంస్థలు రైతుల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. స్పిక్ వరంగల్ రీజనల్ మేనేజర్ షేక్ ముల్లా సుభాన్ మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ఎరువులను తమ స్పిక్, గ్రీన్ స్టార్ సంస్థలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌లో స్పిక్ బోనంజ పథకం కింద స్పిక్ జెన్ ఎంపవర్ నరీష్ సూక్ష్మ పోషకాల ఉత్పాదనలపై కూపన్లు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కూపన్ల ద్వారా గెలుపొందిన రైతులకు విలువైన బహుమతులను పంపిణీ చేస్తున్నట్లు సుభాన్ వెల్లడించారు. వికాస్ ఫెర్టిలైజర్స్ ద్వారా అకినేపల్లి మల్లారం మరియు పరిసర ప్రాంత గ్రామాలకు సుమారు పదివేల కూపన్లు అందిస్తున్నామని ఈ ప్రాంత రైతాంగం తమ ప్రత్యేక ఉత్పత్తులను కొనుగోలు చేసి భోనోంజ పథకంలో భాగస్వాములు కావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం స్పిక్, గ్రీన్ స్టార్ ఉత్పత్తులను ప్రదర్శించి బోనంజా పథకంలో విజేతలైన రైతులకు శిల్పాలిన్ పరదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పిక్ సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ డెవలప్మెంట్ ఆఫీసర్ పవన్ అకినేపల్లి, మల్లారం రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ షేక్ మదర్ సాహెబ్, వీరాపురం కోఆర్డినేటర్ పాడి దామోదర్ రెడ్డి, అకినేపల్లి, మల్లారం నరసింహసాగర్, దోమెడ, టీ కొత్తగూడెం తదితర గ్రామాలను చెందిన సుమారు వందమంది రైతులు పాల్గొన్నారు.

ఓడిన గెలిచినా ప్రజల కోసం పోరాటాలు చేస్తా : కారం పులయ్య

నవతెలంగాణ-వాజేడు

ఎన్నికలలో ఓడిన గెలిచిన ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేస్తానని భద్రాచలం నియోజకవర్గ సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన కారం పుల్లయ్య అన్నారు. వాజేడు మండలంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు మనోధైర్యం అందించారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని, ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని, అధికారం, పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాక్షేత్రంలో సమస్యల సాధనకు పోరాటాలు చేయడమే సిపిఎం పార్టీ లక్ష్యం అని అన్నారు. గుడిసె వాసుల పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని గుడిసె వాసులు అధైర్య పడోద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం తనకు ఎన్నికలలో ఓట్లు వేసినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు బండారి రవి కుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రాజేందర్, మండల కార్యదర్శి కొప్పుల రఘపతి, దావుద్, రాజేష్, చిన్న, దేవయ్య, దామోదర్, కృష్ణ బాబు, సౌమ్య పాల్గొన్నారు.

శ్రీధర్ బాబుకు ముఖ్యమంత్రి పదవీ ఇవ్వాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిమేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ముఖ్యమంత్రి పదవీ ఇవ్వాలని మండల ఎంపీపీచింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, బొమ్మ రమేష్ రెడ్డి, జంగిడి శ్రీనివాస్, నాయకులు భోగే మల్లయ్య, చెంద్రయ్య, వేల్పుల రవి, జంగిడి సమ్మయ్యలు కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని పెద్దతూండ్లలో శివాలయం దేవాలయం, హనుమాన్ ఆలయం వద్ద అంగరంగవైభవంగా పూజలు నిర్వహించారు. మంథని ఎమ్మెల్యేగా ఐదోవసారి అఖండ మెజార్టీతో ఘనవిజయం సాధించి రికార్డులను బ్రేక్ చెసినట్లుగా తెలిపారు..ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా సమర్ధవంతంగా, విద్యావంతుడు,సౌమ్యుడిగా పేరుపొందిన శ్రీధర్ బాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యురాలు బండ లావణ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, సర్పంచ్ రాజు నాయక్, అడ్వాల మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కుర్రె నరేశ్, కీర్తి రాములు, మెట్టు రాములు, శివ, రమేష్‌లు పాల్గొన్నారు.

మిచాంగ్ తుఫాన్ ముంచుకొస్తుంది.

- అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్హర్ రావు

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రం పై పడిందని, ఈఎఫెక్ట్‌తో రాష్ట్రంలో సోమవారం నుండి మంథని నియోజకవర్గంలో పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, గోదావరి, మానేరు తీరాల ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని అవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అధికార యంత్రాంగం ఎలాంటి నష్టాలు జరగకుండా నష్ట నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఆధైర్య పడవద్దు కల్లాల్లో ఉన్న వరి ధాన్యంతో పాటు ఇతర పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రజలందరిని అధికారులు అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

శ్రీధర్ బాబును సీఎంగా ప్రకటించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాంగ్రెస్ అధిష్టానం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మతీన్ ఖాన్, ఓబిసి మండలాధ్యక్షులు పోలు మొండి మంగళవారం ప్రకటనలో కాంగ్రెస్ అధిష్టాన వర్గాన్ని కోరారు. ఈప్రాంతం నుండి ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్ బాబు అనేక శాఖపై పట్టు ఉండడంతో పాటు రాష్ట్రంలోని నాయకులను సమన్వయం చేసి ప్రచారం పరిపాలన అందించే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ పాలన అందించగల సౌమ్యుడు సమర్థుడైన శ్రీధర్ బాబుకె సాధ్యమని వెల్లడించారు.

వాయు గండం - కురిసిన చిరు జల్లులు

- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మారడంతో ఆ ప్రభావం కారణంగా మండలంలో సోమవారం రోజంతా ఆకాశం మేఘామతమై ఉండడమే కాక మంగళవారం పలు గ్రామాల్లో చిరు జల్లులు కురిశాయి.దీంతో జిల్లాలో మీచౌంగ్ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా ప్రస్తుతం కురుస్తున్న చిరు జల్లులు, మబ్బులతో పంటలకు నష్టం జరుగుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో చేతికందే దశలో ఉన్న పత్తి నేలరాలితే నాణ్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. మరోపక్క వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యాన కల్లాల్లో ధాన్యం అరబోసిన రైతులు టార్పాలిన్లు కప్పుతున్నారు.


తేమతో పైర్లకు తెగుళ్లు సోకే ప్రమాదం

తుఫాను కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం, గాలిలో తేమశాతం పెరగడంతో పైర్లకు తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. మిర్చిలో కాయకుళ్ళు తెగులు, వరిలో మానిపండు తెగులు ఆశించే అవకాశం ఉందని వెల్లడించారు.ఏదిఏమైనా అకాల వర్షం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఓవైపు చేతికందే పంటలకు నష్టం జరగనుండగా మరోవైపు తెగుళ్ల ఆశించే ప్రమాదం ఉండడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పంటలను కాపాడుకోవడంలో నిమగ్నమయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి : డీఈవో రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి సూచించారు మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో యూ డైస్ ఫ్లస్ పై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ పాఠశాలలోని మౌలిక వసతులు, సౌకర్యాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను నమోదు చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ ఆఫీసర్ కష్ణ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ రాం రఘుపతి, ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావును కలిసిన సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావును బీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఏరువ సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కేసీఆర్ నివాసం ఎర్రవెల్లి లో కలిసి ఇటీవల జరిగిన ఎన్నికల పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకులకు, కార్యకర్తలకు అధైర్య పడవద్దని అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.మొక్కవోని ధైర్యంతో ముందు సాగాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి భవిష్యత్తులో ప్రజలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కషి చేయాలని కేసీఆర్ సూచించారని సతీష్ రెడ్డి తెలిపారు.

ఇష్టా రీతిన వ్యవహరిస్తున్న అధికారులు

- కాకినాడ ఖాజాలపై పడుతున్న వైనం
- సీఐటీయూ నాయకులు తోగరి శ్రీనివాస్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా ఏరియా సింగరేణి స్టోర్‌లో అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచి అధ్యక్షులు తోగరి శ్రీనివాస్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టోర్ లోని ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు జనరల్ మజ్దూర్లకు అన్యాయం చేస్తూ , ఇష్యు మజ్దూరైన వ్యక్తికి పక్షపాతంగా సహకరిస్తున్నారని మండిపడ్డారు. ఏరియా స్టోర్ లో పదిమంది జనరల్ మజ్దూర్లు ఉండగా , ఇష్యూ మజ్దూర్ కి ముఖద్దం పదవీ కట్టబెట్టి, జనరల్ మజ్దూర్ చేయవలసిన పనిని సైతం ఆయనతో చేయించుకుంటూ, వారి స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. కాకినాడకు స్టోర్ అవసరాలు నిమిత్తం వెళ్లవలసిన స్టోర్ జనరల్ మజ్దూర్ ని పంపకుండా, ఇష్యు మజ్దూర్‌ని పంపుతూ కాకినాడ ఖాజాలపై మోజు పడి తెప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయంపై సదరు అధికారులను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడిగా నిలదీసినప్పటికీ వారిలో ఎటువంటి చలనం లేకపోగా, కనీస స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా వెంటనే సదరు అధికారులు తమ వైఖరిని మార్చుకొని, జనరల్ మజ్దూర్‌లకు తగు రీతిగా న్యాయం చేయకపోతే సహించేది లేదని హెచ్చరించారు.